సమస్యలుంటే సాక్షికి చెప్పండి
మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి
98490 98674
నంబర్‌ను సంప్రదించండి

ప్రజా వినతులకు మెరుగైన పరిష్కారం

- 'జగనన్నకు చెబుదాం'లో జేసీ విశ్వనాథన్ వెల్లడి
- గాజువాకలో వినతుల స్వీకరణ


వినతులు స్వీకరిస్తున్న అధికారులు


రిజిస్ట్రేషన్లు చేస్తున్న సిబ్బంది


కార్యక్రమంలో పాల్గొన్న అర్జీదారులు, అధికారులు

గాజువాక : జగనన్నకు చెబుదాం వేదికగా ప్రజల నుంచి వచ్చే వినతులకు నిర్ణీత కాలంలో చర్యలు తీసుకొని మెరుగైన పరిష్కారం చూపుతామని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ తెలిపారు. జీవీఎంసీ గాజువాక జోనల్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన గాజువాక మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి వినతులను స్వీకరించి, వారితో మాట్లాడారు. సకాలంలో వినతులను పరిష్కరించాలని సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు.

48 వినతులు

గాజువాక మండల స్థాయిలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి ప్రజల నుంచి స్పందన లభించింది. జీవీఎంసీ, రెవెన్యూ, విద్య, హౌసింగ్ విభాగాలకు సంబంధించి 48 వినతులు అందినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమం అనంతరం వాటిని ఉన్నతాధికారులు ఆయా విభాగాల అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, జీవీఎంసీ కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, గాజువాక జోనల్ కమిషనర్ పి.సింహాచలం, గాజువాక, పెదగంట్యాడ తహసీల్దార్లు శ్రీవల్లి, రమాదేవి, వివిధ విభాగాధికారులు పాల్గొన్నారు.

మూడు రోజుల్లో రిప్లై ఇస్తామన్నారు



శ్రీనగర్ వద్ద దిబ్బపాలెం పునరావాస కాలనీలో మా స్థలాన్ని కొంతమంది వ్యక్తులు నకిలీ పట్టాలతో ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ విషయంపై గతంలో స్పందనలో అర్జీ పెట్టుకున్నాం. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చాం. పోలీసులకు ఫిర్యాదు చేశాం. పరిష్కారం కాకపోవడంతో జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అర్జీ పెట్టుకున్నాం. మూడు రోజుల్లో రిప్లై ఇస్తామని చెప్పారు.
– కోనేటి బాబ్జీ, దిబ్బపాలెం కాలనీ

ప్రత్యామ్నాయ మార్గం కోసం విన్నవించాం



పోర్టు, స్టీల్‌ప్లాంట్‌లకు బొగ్గుతో పాటు ఇతర మెటీరియల్లను తీసుకెళ్తున్న వాహనాల నుంచి విపరీతమైన కాలుష్యం ఉత్పన్నమవుతోంది. దీనికోసం వాహనాలను రోడ్డు మళ్లించాలి. దుర్గానగర్ నుంచి కూర్మన్నపాలెం వరకు ప్రత్యామ్నాయ మార్గాన్ని నిర్మించి అందుబాటులోకి తేవాలి. గాజువాక నుంచి కూర్మన్నపాలెం వరకు సరీ్వసు రోడ్డును నిర్మించాలని విన్నవించాం.
– బి.ఎ.త్రినాథస్వామి, వాయిస్ ఆఫ్ గాజువాక ప్రతినిధి

22ఏ జాబితా సమస్య తెలియజేశాం



మాది సిద్ధార్థనగర్ కాలనీ. బీహెచ్‌పీవీ వీకర్స్ సెక్షన్ హౌసింగ్ సొసైటీ ద్వారా ఇళ్లు నిర్మించారు. ఇప్పుడు ఆ కాలనీని 22ఏ జాబితాలో నమోదు చేశారు. దీనివల్ల అవసరానికి మా ఆస్తులపై రుణాలు పొందలేకపోతున్నాం. వారసులకు బదిలీ చేయలేకపోతున్నాం. ఏ అవసరానికీ ఆ ఆస్తి ఉపయోగపడటం లేదు. చాలా ఇబ్బందిగా ఉంది. మా కాలనీని 22ఏ జాబితా నుంచి తొలగించాలని వినతి సమర్పించాం.
– జి.ఎస్.మూర్తి, సిద్ధార్థనగర్ కాలనీ

నీటి సరఫరాలో సమస్యపై వినతి



మాది విలీన ప్రాంతమైన 77వ వార్డు. నీటి సమస్య అధికంగా ఉంది. మున్సిపల్ నీటి సరఫరాలో ప్రెజర్ లేకపోవడం వల్ల మాకు నీరు సరిపోవడంలేదు. ఈ విషయాన్ని జోనల్ అధికారులకు చాలాసార్లు చెప్పాం. ఎమ్మెల్యే అదీప్‌రాజ్ కూడా దీనిపై అధికారులతో మాట్లాడి లెటర్లు కూడా ఇచ్చారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలి.
– కొవిరి షణ్ముఖ శివకుమార్, అప్పికొండ

ప్రజల చెంతకు అధికారులు



ప్రజల వద్దకే వచ్చి వినతులను స్వీకరించాలనే ఉద్దేశంతోనే గాజువాకలో మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించాం. జిల్లా కలెక్టరేట్‌లో ప్రతీ వారం ఈ కార్యక్రమం జరుగుతుంది. వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు, ఇంకా రకరకాల ఇబ్బందులున్నవారు అక్కడికి వెళ్లి తమ సమస్యలను చెప్పుకోలేరు. అందుకే అలాంటివారికి ఇబ్బందులు లేకుండా ఉండాలని ఈ కార్యక్రమం ఇక్కడ ఏర్పాటు చేశాం.
– తిప్పల నాగిరెడ్డి, ఎమ్మెల్యే

గాజువాకకు మరిన్ని వసతులు కల్పించాలి

- అధిక ఆదాయం ఇస్తున్న జోన్ ఇది..
- రోడ్లు, కాలువలు, పార్కులు, క్రీడా ప్రాంగణాలు ఇంకా రావాలి
- సమీక్ష సమావేశంలో జీవీఎంసీ కమిషనర్‌కు వివరించిన ఎమ్మెల్యే నాగిరెడ్డి
- సానుకూలంగా స్పందించిన కమిషనర్
- జోన్ అభివృద్ధికి ప్రాధాన్యమిస్తామని వెల్లడి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

గాజువాక : జీవీఎంసీ గాజువాక జోన్ పరిధిలో అభివృద్ధి పనులపై ఆ సంస్థ కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి సమీక్షించారు. జోన్ పరిధిలోని కార్పొరేటర్లతో కలిసి ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో చేపట్టిన అభివృద్ధి, పరిష్కరించాల్సిన సమస్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గాజువాకలోని 17 పంచాయతీలు జీవీఎంసీలో విలీనమైనా గత పదేళ్లలో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిస్థాయిలో జరగలేదన్నారు. ఈ కారణంగా ఇప్పటికీ పలు ప్రధాన సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. 20 వార్డులు గల గాజువాకను ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. భారీ వర్షాలకు పెద్ద గడ్డలు పొంగి పొర్లడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. జీవీఎంసీకి గాజువాక జోన్ నుంచే అధిక ఆదాయం చేకూరుతోందన్నారు. గాజువాకలో ఇంకా రోడ్లు, కాలువలు, పార్కులు, శ్మశానవాటికలు, క్రీడా ప్రాంగణాలను జీవీఎంసీ కల్పించాల్సి ఉందని తెలిపారు. దీనికోసం అవసరమైన చర్యలను చేపట్టాలని కమిషనర్‌ను కోరారు. కార్పొరేటర్లు మాట్లాడుతూ తమ వార్డుల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.

సమస్యలు పరిష్కరిస్తాం

కమిషనర్ సాయికాంత్ వర్మ మాట్లాడుతూ ఎమ్మెల్యే ద్వారా ఇప్పటికే వివిధ సమస్యలను తెలుసుకున్నానని, పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. షీలానగర్ నుంచి అనకాపల్లి వరకు సర్వీస్ రోడ్‌లో ఆక్రమణలను తొలగించాలని, ప్యాచ్ వర్కులను గుర్తించి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాజీవ్ ఇండోర్ స్టేడియం అభివృద్ధికి అంచనాలను రూపొందించి పని మొదలు పెడతామని తెలిపారు. కార్పొరేటర్లు తెలిపిన సమస్యలపై గాజువాకలో అన్ని వార్డుల్లో పర్యటిస్తానన్నారు. గాజువాక అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిచ్చి పనులను పూర్తి చేస్తామని, సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది, అసౌకర్యం లేకుండా పలు రోడ్లను అభివృద్ధి చేస్తామని, నిత్యం మంచి నీటి సరఫరాను అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు తిప్పల వంశీరెడ్డి, బొడ్డు నర్సింహ పాత్రుడు, దల్లి గోవింద్, మహ్మద్ ఇమ్రాన్, ఉరుకూటి చందు, పల్లా శ్రీనివాసరావు, గుడివాడ సాయి అనూష, కాకి గోవిందరెడ్డి, ఎ.జె.స్టాలిన్, భూపతిరాజు సుజాత, పులి లక్ష్మీబాయి, గంధం శ్రీనివాసరావు, బట్టు సూర్య కుమారి, బొడ్డు గంగారావు, రౌతు శ్రీనివాసరావు, లేళ్ల కోటేశ్వరరావు, బొండా జగన్, మొల్లి ముత్యాలు, గాజువాక జోనల్ కమిషనర్ పి.సింహాచలం, చీఫ్ ఇంజినీర్ పి.రవికృష్ణరాజు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరేష్, హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ దామోదర్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

తుంగ్లాం రైతులకు న్యాయం చేయాలి

అక్కిరెడ్డిపాలెం: ఏపీఐఐసీ పారిశ్రామిక అవసరాల కోసం భూములు కోల్పోయిన 69వ వార్డు తుంగ్లాం గ్రామానికి చెందిన రైతులకు న్యాయం చేయాలని కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి జీవీఎంసీ కమిషనర్‌ను కోరారు. ఎమ్మెల్యే నాగిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ అంశాన్ని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు.


వార్డులో సమస్యలను కమిషనర్‌కు వివరిస్తున్న కార్పొరేటర్ వంశీరెడ్డి

క్లుప్తంగా

పాఠశాలలకు కెనరా బ్యాంక్ వితరణ


దయాల్‌నగర్ పాఠశాలకు గ్రీన్ చాక్ బోర్డులు అందిస్తున్న కెనరా బ్యాంక్ సీనియర్ మేనేజర్

పెదగంట్యాడ: పాఠశాలల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తున్నామని కెనరా బ్యాంక్ సీనియర్ మేనేజర్ రాము అన్నారు. గంగవరం జిల్లా పరిషత్ హైస్కూల్‌కు రెండు మైక్‌లు, అవుట్‌డోర్ లౌడ్ స్పీకర్, 19 ప్లాస్టిక్ కుర్చీలు, దయాల్‌నగర్‌లోని ఎంపీపీ పాఠశాలకు మూడు గ్రీన్ చాక్ బోర్డులు, రెండు అల్మారాలను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ సీఎస్సార్ నిధులతో వీటిని సమకూర్చామన్నారు. గంగవరం జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం మానాపురం రామ మాలతి, దయాల్‌నగర్ పాఠశాల హెచ్‌ఎం రామారావుకు వీటిని అందజేశారు.

హార్టికల్చర్ సొసైటీ అధ్యక్షుడిగా శ్రీనివాసరావు


సొసైటీ అధ్యక్షుడిని, డైరెక్టర్లను సత్కరిస్తున్న నాయకులు

అగనంపూడి: విశాఖ ఉక్కు ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటైన అగనంపూడి హార్టికల్చర్ సొసైటీ అధ్యక్షుడిగా నెల్లి శ్రీనివాసరావును డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెండురోజుల క్రితం 11 మంది డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరంతా అగనంపూడి సీడబ్ల్యూసీలో శనివారం నిర్వహించిన సమావేశంలో నెల్లి శ్రీనివాసరావును అధ్యక్షుడిగా, కార్యదర్శిగా విందుల ఈశ్వరరావు, కోశాధికారిగా మింది కన్నారావులను ఎన్నుకున్నారు. తరువాత అగనంపూడికి చెందిన గ్రామ నాయకులు సొసైటీ పాలకవర్గాన్ని సత్కరించారు. కార్యక్రమంలో జాజుల తాతారావు, కొశిరెడ్డి రమణారావు, బలిరెడ్డి సత్యనారాయణ, మోటూరి వెంకట రమణ,వంకర రాము తదితరులు పాల్గొన్నారు.

తిరుమల బాలాజీ ఆలయానికి రూ. లక్ష విరాళం


ట్రస్ట్ సభ్యులకు విరాళం అందజేస్తున్న బూలిరాజు దంపతులు

అక్కిరెడ్డిపాలెం: షీలానగర్ ఎస్టీబీఎల్ ప్రాంగణంలోని శ్రీ తిరుమల బాలాజీ దివ్యక్షేత్రానికి 88వ వార్డు గవర జగ్గరాజుపాలెంకు చెందిన ఆళ్ల బూలిరాజు దంపతులు రూ.1 లక్ష విరాళం అందజేశారు. శనివారం రాత్రి స్వామిని దర్శించుకున్న దాతలు దివ్యక్షేత్రం ట్రస్ట్ ప్రతినిధులకు ఆ నగదును అందజేశారు. తిరుమల బాలాజీకి వెండి ఆభరణాల నిమిత్తం ఈ మొత్తాన్ని వినియోగించాలని కోరారు.

అభివృద్ధిని ప్రజలకు వివరించండి

ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

పెదగంట్యాడ: నియోజకవర్గ పరిధిలో జరిగిన అభివృద్ధిపై ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పార్టీ నాయకులకు సూచించారు. స్థానిక బీసీ రోడ్డులోని టీఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని వార్డుల్లో ఒక్కో వార్డుకు రూ.10 నుంచి రూ.15 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. నియోజకవర్గంలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కరించామన్నారు. వీటిని ప్రజలకు తెలియజేయాలన్నారు. వలంటీర్లు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు సేకరించాలన్నారు. సీఎం జగన్ సంక్షేమ పాలనలో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, ఇది కొనసాగేందుకు ఆయన్ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోమటి శ్రీనివాసరావు, కార్పొరేటర్లు తిప్పల వంశీరెడ్డి, భూపతిరాజు సుజాత, మహ్మద్ ఇమ్రాన్, ఉరుకూటి చందు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పల్లా చినతల్లి, మండల అధ్యక్షులు రాజాన వెంకటరావు, క్లస్టర్ ఇన్‌చార్జిలు కులుకూరి మంగరాజు, వాడపల్లి రామచంద్రరాజు, నాయకులు మార్టుపూడి పరదేశి, గొందేశి వెంకటరమణారెడ్డి, గొందేశి శ్రీనివాస్‌రెడ్డి, సంపంగి ఈశ్వరరావు, అప్పికొండ మహాలక్ష్మి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌క్లబ్ ఎన్నికలకు ముగిసిన నామినేషన్ల స్వీకరణ

ఉక్కునగరం: స్థానిక సెక్టార్–1 స్టీల్‌క్లబ్ పాలకవర్గం ఎన్నికల నామినేషన్ల ఘట్టం ముగిసింది. అన్ని పోస్టులకు అభ్యర్థులు రంగంలో ఉన్నారు. ఈ నెల 26న జరగనున్న పాలకవర్గం ఎన్నికలకు సంబంధించి శనివారం నామినేషన్లు స్వీకరించారు. ఎన్నికల అధికారి జే.వి.రావు నేతృత్వంలో జరిగిన ప్రక్రియలో కార్యదర్శి పోస్టులకు పెంటకోట రామకృష్ణ, ఎస్.వీరాస్వామి, ఎస్.ఎల్.ఎస్.రావు, ఎస్.వి.సత్యనారాయణ నామినేషన్లు దాఖలు చేశారు. సంయుక్త కార్యదర్శి పోస్టుకు కోన సత్యనారాయణ, డి.వేణుగోపాల్, జి.సురేష్, కర్రి సుమాంజలి పోటీలో ఉన్నారు. కోశాధికారి పోస్టుకు ఆర్.సత్యనారాయణ, కుంచె సత్యనారాయణ నామినేషన్లు వేశారు. గ్రూప్–1కు చెందిన రెండు పోస్టులకు ముగ్గురు అభ్యర్థులు బి.వి.రమణ, వై.రవికుమార్, డి.ఉమామహేష్ నామినేషన్లు దాఖలు చేశారు. గ్రూప్–2లోని ఐదు పోస్టులకు 8 మంది అభ్యర్థులు కె.ఎల్.నరసింహం, ఎం.కృష్ణయ్య, బి.చిట్టిబాబు, పి.పరమేశ్వరరెడ్డి, ఎ.శివశంకర రెడ్డి, ఎ.శ్రీనివాస వర్మ, వి.అప్పలరాజు, వి.ఎస్.బి.రాజు నామినేషన్లు వేశారు.

కాంట్రాక్ట్ కార్మికులకు వృత్తి పన్ను నిలిపివేయాలని వినతి

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులకు వృత్తి పన్ను నిలిపి వేయాలని సీపీఎం నాయకులు జీవీఎంసీ కమిషనర్ శ్రీకాంత్ వర్మను కోరారు. గాజువాక జోనల్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఈ మేరకు సీపీఎం నాయకుడు వి.వి.రమణ వినతిపత్రం అందజేశారు. ప్లాంట్‌లో 16 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు పని చేస్తున్నారన్నారు. పెరుగుతున్న ధరలు కార్మికులకు భారమై, భార్యాభర్తలు ఇద్దరూ పనులు చేస్తున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో నెలకు రూ.200 నుంచి 300 వరకు వసూలు చేయడం భారమన్నారు. కార్మికుల పరిస్థితిని అర్థం చేసుకుని వృత్తి పన్నును నిలిపివేయాలని కోరారు.

సౌత్‌జోన్ వాలీబాల్ పోటీలకు 'విజ్ఞాన్' విద్యార్థులు


పోటీల్లో పాల్గొనున్న విద్యార్థులు

అగనంపూడి : జేఎన్టీయూ విజయనగరం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్ కళాశాలల వాలీబాల్ టోర్నమెంట్‌లో విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు గెలుపొందారు. మాకవరపాలెంలోని అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 16 నుంచి రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ పోటీల్లో విజేతగా నిలిచి, సౌత్‌జోన్ టోర్నమెంట్‌కు ఎంపికయ్యారు. వీరు వచ్చేనెల 8 నుంచి 12 వరకు తిరుపతి పద్మావతి మహిళా కళాశాలలో నిర్వహించనున్న పోటీల్లో పాల్గొనున్నట్లు విజ్ఞాన్ పీడీ రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఈవో శ్రీకాంత్, రెక్టార్ మధుసూదనరావు, ప్రిన్సిపాల్ జె.సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ రవీంద్ర అభినందించారు.

నేడు 'డయల్ యువర్ డిపో మేనేజర్'

ఉక్కునగరం: ఆర్టీసీ కూర్మన్నపాలెం స్టీల్ సిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమం నిర్వహించనున్నామని డిపో మేనేజర్ గౌతమ్ ఛటర్జీ తెలిపారు. ప్రయాణికులు 99592 25593కు ఫోన్ చేసి, తమ సమస్యలు, సూచనలు తెలియజేయవచ్చన్నారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చీటీ నిర్వాహకుల అరెస్ట్


పి.నాగరాజు


రాజేశ్వరి

అక్కిరెడ్డిపాలెం: చీటీల వ్యాపారం చేసి, నగదుతో ఉడాయించిన భార్యాభర్తలను గాజువాక పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. గాజువాక ఎస్ఐ కొల్లి సతీష్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కుంచమాంబ కాలనీకి చెందిన పోతులూరి నాగరాజు, రాజేశ్వరి దంపతులు 250 మంది దగ్గర చిట్టీల పేరుతో డబ్బులు వసూలు చేశారు. కోట్ల రూపాయలతో పరారవడంతో, బాధితులు గాజువాక పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసిన గాజువాక పోలీసులు వారిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు.

ఉక్కు ప్రైవేటీకరణతో ఆర్థిక వ్యవస్థకు ముప్పు


దీక్షలో పాల్గొన్న పోరాట కమిటీ నాయకులు

కూర్మన్నపాలెం: దేశ ఆర్థిక వ్యవస్థకు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణతో తీవ్ర ముప్పు వాటిల్లనుందని ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు అన్నారు. కూర్మన్నపాలెం కూడలిలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద నిర్వహిస్తున్న రిలే దీక్షల్లో 1010 వ రోజు, శనివారం సంస్థకు చెందిన పలు విభాగాల కార్మికులు పాల్గొని, సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధ్వంసకర ప్రయత్నాలకు అండగా ఉంటూ, వాటిని అమలు జరిపే అధికారులకు కార్మికులు ఐక్య పోరాటాలతో గుణపాఠం నేర్పుతారన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటే మంచిదని, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కొనక తప్పదన్నారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో ఉత్సాహంగా పోటీలు


మ్యూజికల్ చైర్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

గాజువాక : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గాజువాక శాఖా గ్రంథాలయంలో శనివారం క్యారమ్స్, చెస్ పోటీలను నిర్వహించారు. టీమ్‌ల వారీగా నిర్వహించిన ఈ పోటీల్లో 40 మంది బాలబాలికలు పాల్గొన్నట్టు గ్రంథాలయాధికారి బి.చంద్రకళ తెలిపారు. ఈ పోటీల అనంతరం గాజువాక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దేశభక్తి గీతాలు, పద్య పఠనం పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో 63 మంది విద్యార్థులు పాల్గొన్నట్టు గ్రంథాలయాధికారి తెలిపారు. విజేతలకు ఈ నెల 20న బహుమతి ప్రదానోత్సవం నిర్వహిస్తామని పేర్కొన్నారు.

పెదగంట్యాడ గ్రంథాలయంలో..

పెదగంట్యాడ: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పెదగంట్యాడ శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు శనివారం మ్యూజికల్ చైర్, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో వివిధ పాఠశాలల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రంథాలయాధికారి పీవీ రమణ పాల్గొన్నారు.

షిప్‌యార్డ్ ఎన్నికల్లో విజయంపై ఇంటక్ హర్షం

ఉక్కునగరం: హిందుస్థాన్ షిప్‌యార్డ్ గుర్తింపు ఎన్నికల్లో ఇంటక్ యూనియన్ విజయం సాధించడంపై స్టీల్ ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్, అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు హర్షం ప్రకటించారు. ఈ ఎన్నికల్లో ఏ ఒక్క యూనియన్‌తో పొత్తు లేకుండా ఒంటరిగా పోరాడి 167 ఓట్ల మెజార్టీతో గెలుపొందడం కార్మికులకు ఇంటక్‌పై ఉన్న నమ్మకానికి నిదర్శనమని ప్రకటనలో పేర్కొన్నారు.

అగ్నికుల క్షత్రియ కార్తీక వన మహోత్సవం నేడు

అక్కిరెడ్డిపాలెం: విశాఖ జిల్లా అగ్నికుల క్షత్రియ కార్తీక వన మహోత్సవాన్ని ఆదివారం భెల్ వద్ద గల గ్లోబెక్స్ పక్కన నిర్వహించనున్నట్లు క్షత్రియ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అంగ రాం ప్రసాద్, కార్యనిర్వాహక కార్యదర్శి వరదాడ వెంకటరమణ తెలిపారు.

బిల్డర్స్ డే శుభాకాంక్షలు - Advt Feature
బిల్డర్స్ డే శుభాకాంక్షలు
2 & 3 BHK LUXURY FLATS FOR SALE
R.K.Infra Projects
Backside: Praveen Marbles, Gallavanipalem, Aganampudi.
Cont: 94401 05008, 94926 86252, 96400 90767

బిల్డర్స్ డే శుభాకాంక్షలు
ప్రియమైన మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, క్షేత్రస్థాయి సిబ్బందికి బిల్డర్స్ డే శుభాకాంక్షలు
అభిమాని

VIJAYALAKSHMI PALACE
బిల్డర్స్ డే శుభాకాంక్షలు
BUILDERS RAJENDRA CONSTRUCTIONS
Office Address : RAJENDRA BIDZ, Flat No. 101, Shirdi Sai Nagar, Gallavanipalem, Aganampudi, Visakhapatnam Dt. Cell : 9908986999, 9441360031

బిల్డర్స్ డే శుభాకాంక్షలు
BUY OR SALE LANDS, PLOTS, FLATS
P.S.CONSTRUCTIONS PROMOTERS & DEVELOPERS
SRINAGAR, GAJUWAKA, VSP-26
Joint Secretary Visakha YSRCP MP Constituency
Cell: 9393271777

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
గాజువాక
9912222749, 9705347420
Office mail : sakshiadvtvsp@gmail.com

Best of Luck Team India - Advt Feature
MISSION WORLD CUP 2023
Best of Luck Team India
GOLD & SILVER MERCHANTS ASSOCIATION GAJUWAKA

Best of Luck Team India
Training Classes ఇవ్వబడును
వెల్డర్స్, ఫిట్టర్స్, రిగ్గర్స్, ఎలక్ట్రీషియన్స్, ప్లంబర్స్‌కి
అతి తక్కువ ఖర్చుతో Training Classes ఇవ్వబడును
ALFA TECHNICAL SERVICES
Ph : 9985933774, 7799747684

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
గాజువాక
7997958388, 9912440606